ఘనంగా ధనుర్మాసోత్సవాలు

రామాయంపేట, జనవరి 6: రామాయంపేటలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలను ఘనంగా జరుపుతున్నారు. శనివారం తెల్లవారుజామునే ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో చేరుకుని స్వామికి పల్లకీసేవ నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు ఊరేగింపు చేశారు. స్వామికి మంగళహారతులు, నైవేద్యాలను సమర్పించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మంత్రి దామోదర రాజనర్సింహకు సన్మానం

మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్

మెదక్, జనవరి 6 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్ కలిసి, సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావును టీఎన్జీవో జిల్లా సంఘం ఆధ్వర్యంలో కలిసి, సన్మానించారు. ఆయనతో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మినికి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు ఎగ్బాల్ పాషా, ఫజలుద్దీన్, కార్యనిర్వాహక కార్యదర్శి చిరంజీవాచార్యులు, మెదక్ యూనిట్ అధ్యక్షుడు పంపరి శివాజీ, పంచాయతీరాజ్ ఉద్యోగుల జిల్లా సహాధ్యక్షులు మాణిక్యాల చంద్రశేఖర్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం

రామాయంపేట, జనవరి 6 : మృతుడి కుటుంబానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆర్థిక సాయాన్ని పంపించారు. శనివారం రామాయంపేటకు చెందిన పొల్కం భిక్షపతి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రోహిత్ కార్యకర్తలతో మృతుడి కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయాన్ని పంపించారు. ఈ ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ కార్యకర్త లు ఎనిశెట్టి లశోక్, డాకి స్వామి, మల్లారెడ్డి, భూమ కిషన్ తదితరులు శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

మంత్రి పర్యటనలో ప్రొటోకాల్ పాటించడంలేదు

చేగుంట, జనవరి 6 : మంత్రి పర్యటనలో ప్రొటోకాల్ పాటించడం లేదని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎర్ర యాదగిరి, సోమ సత్యనారాయణ ఆరోపించారు. చేగుంటలో ఆయన మాట్లాడుతూ మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్న కార్యక్రమంలో ఎమ్మెల్యే ఫొటో పెట్టకుండా కార్యక్రమాన్ని నిర్వహించడం సరి కాదన్నారు. చేగుంట మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన ప్రజాపాలనలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఫొటోను ఫ్లెక్సీలో పెట్టకపోవడం బాధాకరమని, అధికారులే రాజకీయ నాయకులుగా ప్రవర్తించడం మంచి పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎర్ర యాదగిరి, సోమ సత్యనారాయణ, వెంకటి, లక్ష్మణ్, ఆంజనేయులు ఉన్నారు.

డీఏలు వెంటనే మంజూరు చేయాలి

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

చిన్నశంకరంపేట, జనవరి6: ఉపాధ్యాయులకు ఇచ్చే డీఏలను వెంటనే విడుదల చేయాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చిన్నశంకరంపేటలో ఎస్టీయూ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్, హెచ్ఎంలు పుష్పవేణి, సాయిరెడ్డి, శ్రీనివాస్, శివప్రసాద్, ఎస్టీయూ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, గోపాల్, జైరుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు కొల్చారం విద్యార్థిని

నిక్షిత

కొల్చారం, జనవరి 6 : కొల్చారం మండలకేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని నిక్షిత రాష్ట్రస్థాయి షాట్‌పుట్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు.

వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ప్రెస్‌క్లబ్ సభ్యులు

మెదక్, జనవరి 6 (నమసే తెలంగాణ) : జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మెదక్‌లో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని మెదక్ ప్రెస్‌క్లబ్ సభ్యులు వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు. మెదక్‌లోని సాయిబాలాజీ గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దొంతి నరేశ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 1000 మంది జర్నలిస్టులు, 5000 ప్రభుత్వ పెన్షన్‌దారులు ఉన్నారన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- వైద్యారోగ్యశాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ
- చేగుంటలో దరఖాస్తుల స్వీకరణ
- మెదక్ జిల్లాలో ముగిసిన ప్రజాపాలన

చేగుంట : ప్రజాపాలనలో మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ

చేగుంట/ రామాయంపేట రూరల్/ పెద్దశంకరంపేట/ చిలిపిచెడ్/ మెదక్ మున్సిపాలిటీ/ చిన్నశంకరంపేట/ కౌడిపల్లి, జనవరి 6 : అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని రాష్ట్ర వైద్యారోగ్యశాఖల మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. చేగుంట ఎంపీపీ కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమంలో మంత్రి శనివారం పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ జిల్లాలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేశ్, కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, డీపీవో సాయిబాబా, జిల్లా వైద్యాధికారి చందూనాయక్, మండల ప్రత్యేకాధికారి జమ్లా నాయక్, తహసీల్దార్ గియాఉన్నీసాబేగం, ఎంపీడీవో ఆనంద్‌మేరీ పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డులు అందించాలి

రామాయంపేట మండలంలో ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులను పరిశీలించి వెంటనే అందజేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజాపాలన ముగుస్తున్నందున భారీగా దరఖాస్తులు చేసుకోవడానికి ప్రజలు వచ్చారు. కొత్త రేషన్‌కార్డులకు దరఖాస్తు ఫారాలు వచ్చాయని అందులోనే వివరాలు నింపి ఇవ్వాలని అధికారులు చెప్పడంతో ఒక్కసారిగా జనం ఎగబడ్డారు.

ప్రజాపాలన దరఖాస్తులపై డీఎఫ్‌వో సమీక్ష

పెద్దశంకరంపేటలోని మండల పరిషత్ కార్యాలయంలో డీఎఫ్‌వో రవిప్రసాద్ పంచాయతీ కార్యదర్శులు, డాటాఎంట్రీ ఆపరేటర్లతో శనివారం సమావేశం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఆపరేటర్లు క్షుణ్ణంగా పరిశీలించి, ఆన్‌లైన్‌లో డాటా ఎంట్రీ చేయాలన్నారు. ఆయనతో తహసీల్దార్ గ్రేసీబాయి, ఎంపీడీవో రఫీ కున్నీసా, ఆర్ఐ శరనప్ప ఉన్నారు.

పొరపాట్లు లేకుండా ఆన్‌లైన్ చేయాలి

ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించి, పొరపాట్లు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డాటా ఎంట్రీ ఆపరేటర్లకు తహసీల్దార్ ముసాద్దిక్, మండల ప్రత్యేకాధికారి కృష్ణయ్య సూచించారు. శనివారం నుంచి ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తున్నారు. నమోదును తహసీల్దార్, మండల ప్రత్యేకాధికారి పరిశీలించారు. దరఖాస్తుదారుల ఆధార్, రేషన్‌కార్డు, మొబైల్ నంబర్లతోపాటు ఇచ్చిన సమాచారాన్ని అప్‌లోడ్ చేయాలన్నారు. వారితో ఫైజాబాద్ గ్రామ కార్యదర్శి నాగరాజు, మండల ఏఎస్‌వో వెంకటేశ్వం, సిబ్బంది ఉన్నారు.

జిల్లాలో ముగిసిన ప్రజాపాలన

డిసెంబర్ 29న ప్రారంభమైన ప్రజాపాలన కార్యక్రమం శనివారంతో ముగిసింది. మెదక్ జిల్లా కేంద్రంలోని 29, 31, 32వ వార్డుల్లో కౌన్సిలర్లు బొద్దుల రుక్మిణి, శ్రీనివాస్, మానసతో కలిసి మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జానకీరామ్‌సాగర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ఎంపీడీవో ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సర్పంచ్ రాజిరెడ్డితో కలిసి అధికారులు ప్రజ ల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

నేటి నుంచి 17 వరకు కంప్యూటరీకరణ

ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను నేటి నుంచి ఈ నెల 17వ తేదీ వరకు కంప్యూటరీకరణ చేస్తామని డీఈవో రాధాకిషన్ తెలిపారు. కౌడిపల్లి మండలంలోని షేరి తండాలో శనివారం ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ రాజునాయక్, డీఈవో రాధాకిషన్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కౌడిపల్లి మండలంలో 11,900 మంది దరఖాస్తు చేశారని తెలిపారు. నేటినుంచి 17వ తేదీ వరకు దరఖాస్తులను డాటా ఎంట్రీ చేస్తామన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్, వెటర్నరీ డాక్టర్ రాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి, పీఆర్ఏఈ ప్రభాకర్, ఏపీఎం సంగమేశ్వర్, ఉప సర్పంచ్ స్వరూపాబాయి, పంచాయతీ కార్యదర్శి ఇర్షత్, హెల్త్ సూపర్‌వైజర్ రమేశ్, ఎంఎల్‌హెచ్‌పీ దేవకృప, ఏఎన్ఎంలు రాజమణి, మాజిద్ పాల్గొన్నారు.

9న మత్స్య సహకార సంఘం సర్వసభ్య సమావేశం

మెదక్, జనవరి 6 (నమస్తే తెలంగాణ): జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార నూతన సంఘం ఏర్పాటు చేసేందుకు ఈ నెల 9న సర్వసభ్య సమావేశాన్ని మెదక్‌లోని ద్వారకా గార్డెన్స్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా మత్స్య శాఖ అధికారి నర్సింహారావు తెలిపారు. మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాలు విడిపోయాయని, దీంతో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకారం సంఘాన్ని రద్దు చేశారని తెలిపారు. ఈ సభకు జిల్లాలోని సంఘాల అధ్యక్షులు హాజరుకావాలని కోరారు.

బడి బయట పిల్లల సర్వే

చేగుంట, జనవరి 6 : బడిబయట పిల్లలను గజ్వేల్, హైదరాబాద్ కళాశాలల్లో చేర్పించినట్లు కర్నాల్‌పల్లి పాఠశాల హెచ్ఎం సీహెచ్ సత్యనారాయణ శనివారం తెలిపారు. కర్నాల్‌పల్లిలో పర్యటించి హెబిటేషన్‌లో 18 ఏండ్లలోపు పిల్లలను గుర్తించి బడి మధ్యలో చదువు మానేయ వద్దని తెలిపారు. ఆయనతో సీఆర్పీ సంతోష్‌రెడ్డి ఉన్నారు.

చిన్నశంకరంపేట తహసీల్దార్‌గా మన్నన్

చిన్నశంకరంపేట, జనవరి 6 : చిన్నశంకరంపేట తహసీల్దార్‌గా ఎంఎ మన్నన్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గత తహసీల్దార్‌గా పని చేసిన చంద్రశేఖర్ మనోహరాబాద్‌కు బదిలీ అయ్యారు.

'వికసిత భారత్'పై అవగాహన

నిజాంపేట, జనవరి 6: మండలంలోని నందిగామలో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని అధికారులు శనివారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్తులకు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రీతి, ఎంపీటీసీ సురేశ్, పంచాయతీ కార్యదర్శి ఆరిఫ్ హుస్సేన్, ఇన్‌చార్జి నోడల్ అధికారి భాస్కర్, జిల్లా ఇన్‌చార్జ్ శ్రీనివాస్ ఉన్నారు.

చంద్రబాబుకు డాక్టరేట్

పీహెచ్‌డీ పట్టా అందుకుంటున్న చంద్రబాబు

నర్సాపూర్, జనవరి 6 : నర్సాపూర్‌లోని బీవీఆర్ ఐటీ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ (సీఈఈ) విభాగం అధ్యాపకుడిగా పనిచేస్తున్న డాక్టర్ చంద్రబాబు జేఎన్‌టీయూఏ (అనంతపురం) యూనివర్సిటీ నుంచి శనివారం పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. ఇంటెలిజెంట్ టెక్నిక్ ఉపయోగించి గరిష్ట పవర్ పాయింట్ ట్రాకింగ్ (ఎంపీపీటీ) కంట్రోలర్ పనితీరు మెరుగుదలపై పరిశోధన చేశారు. డాక్టర్ చంద్రబాబును బీవీఆర్ఐటీ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ దూబె, మేనేజర్ బాపిరాజు, ఈఈఈ హెచ్‌వోడీ డాక్టర్ కె.రాయుడు అభినందించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

పాపన్నపేట, జనవరి6: ఏడుపాయల చెక్ డ్యాంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు పాపన్నపేట ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఏడుపాయల చెక్‌డ్యాంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు శనివారం సమాచారం అందిందన్నారు. ఘటనా స్థలా నికి చేరుకుని, మృతదేహాన్ని బయటకు తీసి, పరి శీలించగా ఎలాంటి ఆధారాలు లభించలేదు. దీంతో గుర్తు తెలియని 30 నుంచి 35 ఏండ్ల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తిగా నిర్ధారించి కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రమ్య మృతి కారకులను కఠినంగా శిక్షించాలి

- బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

చేగుంట : దవాఖానలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

చేగుంట పోలీసుస్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న రెడ్డిపల్లి వడ్డెర కాలనీవాసులు, బాధిత కుటుంబీకులు

చేగుంట, జనవరి 6: చేగుంట మండలం రెడ్డిపల్లిలోని వడ్డెర కాలనీలో పెండ్లి బృందాన్ని కారుతో ఢీకొట్టిన ఘటనలో మృతి చెందిన రమ్య కుటుంబంతోపాటు తీవ్రంగా గాయపడిన బాధిత కుటుంబాలను శనివారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మృతురాలి కుటుంబంతోపాటు గాయపడిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. నిందితుడికి కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను కోరారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ శ్రీనివాస్, జడ్పీటీసీ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, సుభాష్‌రెడ్డి, నారాయణరెడ్డి, నాయిని రాజ్‌గోపాల్, జగతి, గర్దాస్ రామారావు ఉన్నారు.

నిందితుడిని శిక్షించాలని రాస్తారోకో

రమ్య మృతికి కారణమైన వడ్డె నరేందర్‌ను కఠినంగా శిక్షించాలని రమ్య కుటుంబం, బాధిత కుటుంబ సభ్యులు చేగుంట పోలీస్‌స్టేషన్ ఎదుట శనివారం ధర్నా, రాస్తారోకో చేశారు. మూడు రోజులుగా రమ్య మృతదేహం మార్చురీలోనే ఉన్నా, నిందితుడిని ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడంపై బాధిత కుటుంబాలు, బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రమ్య కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు
- కేక్ కట్‌చేసి, మిఠాయిలు పంచుకున్న నాయకులు, కార్యకర్తలు

చిన్నశంకరంపేట మండలకేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న బీఆర్ఎస్ నేతలు

నిజాంపేట, జనవరి6: నిజాంపేటలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను బీఆర్ఎస్ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎల్లమ్మ ఆలయంలో పద్మారెడ్డి పేరిట ప్రత్యేక పూజలు చేసి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సిద్ధిరాములు, పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు మావురం రాజు, టీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి రంజిత్‌గౌడ్, ఎంపీటీసీ బాల్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు గౌస్, నిజాంపేట పీఏసీఎస్ చైర్మన్ బాపురెడ్డి, రామాయంపేట ఏఎంసీ డైరెక్టర్ వెంకటేశం, మాజీ ఎంపీపీ సంపత్, తిరుమల ఆలయ కమిటీ చైర్మన్ మహేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ స్వామిగౌడ్, పాల్గొన్నారు.

రామాయంపేటలో...

రామాయంపేట, జనవరి 6: మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పుట్టిన రోజు వేడేకలను హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించారు. రామాయంపేట నుంచి పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, పురపాలిక వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, నాయకుడు యాదగిరి, మాజీ ఏఎంసీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, దేమే యాదగిరి, చిలుక గంగాధర్, కోనాపూర్ సర్పంచ్ దోమ చంద్రకళ, ఇమానియేల్, మర్కు దత్తు, చింతల రాములు, కొండల్‌రెడ్డి తరలివెళ్లారు. శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంరంపేట, జనవరి 6: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం చిన్నశంకరంపేటలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు రాజు, లక్ష్మారెడ్డి, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, సర్పంచ్‌లు, శ్రీనివాస్‌రెడ్డి,నరసమ్మ, ఎంపీటీసీ శివకుమార్, సింగిల్‌విండో చైర్మన్ అంజిరెడ్డి నాయకులు స్వామి రమేశ్ దుర్గాపతి, దశరథం యాదగిరి శివుడు, మల్లేశం, సత్తయ్య, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, చైర్మన్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Dt: 06/01/2024

The general public is hereby informed that, my clients (1) E.Venkateswar, S/o. Late E.V.Ramalingam & E.Ratna bai, aged about 55 years, Occ: Business, R/o: H.No.1-7-1002/2, Ramnagar, Musheerabad, Hyderabad-020, (2) Smt. G. Lalithamma, W/o. G.Chenna Reddy, Aged about 66 years, Occ: Business, R/o: H.No.11-13-554/2, Road No.15, Alkapuri, R.K.Puram, Saroornagar, Hyderabad-035, are the joint absolute owners and possessors of land bearing Plot No.2D (Part), admeasuring 800.00 Sq. Yards and Plot No.2D (Part) admeasuring 1200.00 Sq. Yards, respectively thus total admeasuring 2000 Sq. Yards, in Sy.Nos.53 & 54, situated at Mansoorabad Village, Saroornagar Revenue Mandal, under GHMC L.B.Nagar Circle, Ranga Reddy District which is bounded by North: Road to Karmanghat (120'0 Wide Road), South: Part of Plot No.2D pertaining to 400 Sq yards in Sy No.76 in Sahebnagar Kurdhu Village, East: 15'0 Wide Road, West: Neighbours House which is the schedule property.

It is to be informed that, if anyone came in to light and claiming that they are the owners of the above mentioned property by showing any documents, obtain the loan from bankers, other financial transactions my clients are not liable for any issues and my clients are no way concerned to either of persons or documents.

Sd/- **KUPPAM NAGA PRASAD**
ADVOCATE & ASSOCIATES,
O/o: Plot No.7 N/P, Road No.2,
Sowbhagyapuram Colony, Kothapet,
Hyderabad-500102.
Cell No.9866 750 710

ప్రతి కుటుంబానికి పథకాలు అందాలి

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి

గోమారంలో మాట్లాడుతున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

శివ్వంపేట, జనవరి 6: అర్హులైన ప్రతి కుటుంబానికీ ఆరు గ్యారెంటీ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గోమారం గ్రామంలో సర్పంచ్ లావణ్యారెడ్డి, ఎంపీడీవో భారతితో కలసి ఎమ్మెల్యే ప్రజాపాలనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు నిరుపేదలకు అందేందుకు తమవంతు కృషి చేయాలన్నారు. మండలంలోని రత్నాపూర్, శివ్వంపేట, తాళ్లపల్లి, శభాష్‌పల్లి గ్రామాల్లో ప్రజాపాలన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, ఎంపీటీసీ నర్సింహారెడ్డి, ప్రత్యేకాధికారి నర్సయ్య, ఎంపీవో తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

పిల్లలు తల్లిదండ్రుల సంరక్షణ చూడాలి

- జూనియర్ సివిల్ జడ్జి అనిత

నర్సాపూర్ కోర్టులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి అనిత

నర్సాపూర్, జనవరి 6: తల్లిదండ్రుల సంరక్షణ కొడుకులు, కూతుళ్లదేనని జూనియర్ సివిల్ జడ్జి అనిత అన్నారు. తల్లిదండ్రుల ఆలనాపాలన చూడకుంటే వారి ద్వారా సంక్రమించిన స్థిరాస్తులు చట్టరీత్యా తిరిగి తల్లిదండ్రులకు చెందుతుందన్నారు. శనివారం నర్సాపూర్ కోర్టులో మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి అనిత అధ్యక్షతనలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి అనిత మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీలతోపాటు వయోవృద్ధులకు చట్టపరమైన సమస్యలు తలెత్తినప్పుడు మండల్ లీగల్ సర్వీస్ కమిటీని ఆశ్రయించి ఉచిత న్యాయం పొందవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ స్థిరాస్తులను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఇటీవల కొంత మంది భార్య ఉండగానే చట్ట విరుద్ధంగా రెండో పెండ్లి చేసుకొని భార్యాపిల్లలను మోసం చేస్తున్నారని, అటువంటి పెండ్లి చట్ట వ్యతిరేకమన్నారు. చట్ట విరుద్ధంగా పెండ్లి చేసుకుంటే చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారని హెచ్చరించారు. అనంతరం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ బెంచ్ ద్వారా వివిధ రకాల కేసులను పరిష్కరించారు. న్యా విజ్ఞాన సదస్సులో న్యాయవాదులు స్వరూపరాణి, ఇక్బాల్ జాఫర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ రాములోరి అక్షింతల పంపిణీ

పెద్దశంకరంపేటలో అయోధ్య రాముడి అక్షింతల ఊరేగింపు

చిలిపిచెడ్ : గౌతాపూర్‌లో అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

పెద్దశంకరంపేట/ రామాయంపేట/ రామాయంపేట రూరల్/ నిజాంపేట/ చిలిపిచెడ్, జనవరి 6: ఆధ్యాత్మిక చింతనతోనే మానవ జీవితానికి సార్థకత లభిస్తుందని కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతులు సం గ్రాం మహరాజ్, దేవీదాస్ మహరాజ్ అన్నారు. పెద్దశంకరంపేటలోని రామాలయంలో అయోధ్య రాముడి అక్షింతల కలశాలకు పూజలు చేశారు. గ్రామంలో ఊరేగించి ఇంటింటికీ పంపిణీచేశారు. రామాయంపేటలోని కేసీఆర్ కాలనీకి అయోధ్య రాముడి అక్షింతలను వీహెచ్‌పీ నాయకులు ఇంటింటికీ పంపిణీ చేశారు. ప్రగతి ధర్మారం గ్రామంలో రాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. నిజాంపేట మండల కేంద్రంలో శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర కమిటీ సభ్యులు అయోధ్య రాములోరి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. చిలిపిచెడ్ మండలంలోని గౌతాపూర్, పైజాబాద్ గ్రామాల్లో రాముడి అక్షింతలను ఊరేంగించి, ఇంటింటికీ పంపిణీ చేశారు.

సికింద్లాపూర్‌లో ఫీల్డ్ అసిస్టెంట్ అంత్యక్రియలు


సికింద్లాపూర్‌లో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్‌చారి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంపీపీ హరికృష్ణ, ఎంపీడీవో భారతి

శివ్వంపేట, జనవరి 6 : గోమారం గ్రామ శివారులో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో సికింద్లాపూర్ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్‌చారి మృతి చెందడం బాధాకరమని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. ఎంపీడీవో భారతి, ఎంపీవో తిరుపతిరెడ్డి, సర్పంచ్ ఏనుగు సుధాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రామారం నర్సింహులు తదితరులు సికింద్లాపూర్‌లో శ్రీనివాస్‌చారి మృతదేహాన్ని సందర్శించి, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీనివాస్‌చారి మృతితో సికింద్లాపూర్‌లో